Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 214 | Wednesday : 30.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :214 | బుధవారం 30 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4


WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774

# 21 మందికి స్ట్రెయిట్ వార్నింగ్





- మళ్లీ మళ్లీ గెలిచి అసెంబ్లీకి రావొచ్చు
- ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతామంటే మీ ఇష్టం
- ఎమ్మెల్యేలకు పదే పదే వార్నింగ్ ఇస్తూ వస్తున్నారు సీఎం చంద్రబాబు
- ఇప్పటివరకు 21మంది ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అయిన సీఎం
- ఎమ్మెల్యేల అనుకూలతలు, ప్రతికూలతలను బేరీజు వేస్తూ..
- పనితీరులో ఎలాంటి మార్పులు చేసుకోవాలో సలహాలు, సూచనలు ఇస్తున్నారట

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

మీరు బాగా పనిచేస్తే.. పార్టీకి మేలు. మీ పొలిటికల్ ఫ్యూచర్ బాగుంటుంది. మళ్లీ మళ్లీ గెలిచి అసెంబ్లీకి రావొచ్చు. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతామంటే మీ ఇష్టం. అంటూ ఎమ్మెల్యేలకు పదే పదే వార్నింగ్ ఇస్తూ వస్తున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే పలుసార్లు ఎమ్మెల్యేలతో భేటీ అయి..అలర్ట్ చేస్తూ..వార్నింగ్‌లు ఇస్తూ వచ్చిన చంద్రబాబు..ఇప్పుడు ఏకంగా వన్ టు వన్ మీటింగ్‌లు పెట్టుకున్నారు. ఇప్పటివరకు 21మంది ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అయిన సీఎం.. ఎమ్మెల్యేల పనితీరు..వారి మీద వచ్చిన ఆరోపణలు..క్యాడర్‌కు అందుబాటులో ఉన్న తీరు..ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటిపై ఆరా తీశారట. తనకు ఉన్న ఇన్ఫర్మేషన్, గ్రౌండ్ రిపోర్ట్ ప్రకారం ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తున్నారట. - మిగతా3లో



## ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముమూర్తం కావాలా ఏంటి?

- ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం
- ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్
- మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు
- ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది.
- ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు
- కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి.. మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది
- పాక్ బిత్తర పోయింది.. మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు
- ముమూర్తం కావాలా ఏంటి?

## డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

- అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది
- 2019 తర్వాత ఏపీలో వచ్చిన ప్రభుత్వం నుంచి సహకారం ఆగిపోయింది
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలిలి
- సింగపూర్ దేశ మంత్రి టాన్సీ లెంగ్ వెల్లడి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్ లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ - మిగతా3లో



## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం

- ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నది
- ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుంది
- ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదు



## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే

- భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు.
- మన సైనికుల్ని యుద్ధానికి పంపి.. వారి చేతులు కట్టేశారు: రాహుల్
- భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు
- ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్నించడం లేదు
- ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు.

## పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్



- ఏనుగుల గుంపు కదలికలపై వాట్సాప్ ద్వారా హెచ్చరికలు..
- ఏనుగులు ఎటువైపు వెళ్తున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ
- ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు.
- అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఏనుగులు - మిగతా3లో

## పార్టీ తరపున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం



- వైఎస్ జగన్ సంచలన ప్రకటన
- ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చు
- ఫలానా వ్యక్తి లేదంటే ఫలానా అధికారి అన్యాయంగా ఇబ్బంది పెడితే ఆ వివరాలు ఎంట్రీ చేయాలి
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన ఉంటుంది

### జర్నలిస్టు పిల్లలకు

## ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీ

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:**

జిల్లాలోని అన్ని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతంరాయితీ ఫీజుకల్పిస్తామని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం చిత్తూరు ప్రెస్ క్లబ్, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూ డబ్ల్యూజే) ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ విషయమై వెంటనే స్పందించిన కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని డిఆర్ఓ డీఈఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు చిత్తూరు ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రెస్ ప్రెస్ అధ్యక్షుడు రమేష్ బాబు,కార్యదర్శి కాలేశ్వర్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే చిత్తూరు జిల్లా అధ్యక్షుడు లోకనాథం,చిత్తూరు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శివకుమార్, ఏపీయూడ బ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ కే.యం అశోక్ కుమార్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దొంగలు అరెస్ట్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:**

ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను కుప్పం పోలీసులు చాకచక్యంగా పట్టుకుని వారి వద్ద నుండి 18 వాహనాలను సీజ్ చేసి ఆరుమందిని అరెస్ట్ చేశారు. గుడిపల్లె పోలీస్‌స్టేషన్లో కుప్పం డి.ఎస్.పి పార్థసారథి, కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, అర్బన్ సీఐ శంకరయ్యలు మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఇటీవలికాలంలో ఆంధ్ర, తమిళ నాడు, కర్నాటక ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని తెలిపారు. పిఈఎస్ మెడికల్ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అరుణ్ కుమార్, హరి, మోహన్, మణి గండన్, ముకేష్, దినేష్‌లను పట్టుకుని విచారించా మని తెలిపారు. కదిరి గోపనపల్లి వద్ద దాచి ఉంచిన 18 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండి తమ తమ వాహనాలకు సంబంధించి లాక్‌లను సరిచూసుకోవాలని సూచించారు.

## లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం పై అవగాహన

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:**



లేఅవుట్ రెగ్యులేషన్ స్కీంపై కుప్పం పురపాలక సంఘం కార్యాలయంలో అవగాహన కార్య క్రమం జరిగింది. మంగళవారం కమిషనర్ ఛాంబర్లో జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ ఎల్.ఆర్. ఎస్. పథకాన్ని రాష్ట్రప్రభుత్వం జీవోఎంఎస్ నెంబర్134ద్వారా మార్గదర్శ కాలు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ల్యాండ్ డెవలపర్స్‌కి ఎల్లారిస్ యొక్క అవగాహన కల్పించారు. ఈ పథకంద్వారా అక్రమలేఔట్లను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ఏడాది జూన్ 25నాటికి ప్లాటుకొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పొందినవారు ఎస్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. మంగళవారం రోజు నుండి 90 రోజులలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుచేసుకోవాలని ప్లాట్ యజమానులకు, లేఅవుట్ల డెవలపర్స్‌కు పిలుపునిచ్చారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

## పేదరికం లేని సమాజంచేయడమే పి–4 సర్వే లక్ష్యం: జాకీర్



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 29బీ**

కుప్పం పట్టణంలోని పి–4 సర్వే యొక్క లక్ష్యము గురించివివరిస్తూ వార్డు సచివాలయం మూడులో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జాకీర్ మాట్లాడుతూ.. పేదరికం లేని సమాజమును తయారు చేయడమే పి–4 సర్వే యొక్క లక్ష్యము అని తెలిపారు. పేదవారిని ఆర్థిక సామాజిక రంగాల్లో తీసుకొచ్చే విధంగా సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. పేదలను ధనికులను భాగస్వామ్యం చేసేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జాను భాష, వీఆర్వో రాయుడు, అడ్మిన్ సెక్రటరీ కవిత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సిబ్బందికి ఘన సన్మానం

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 29:**



బ్రాహ్మణపల్లి సచివాలయం నుండి బదిలీపై వెళుతున్న సచివాలయ సిబ్బందిని మంగళవారం వైస్ ఎంపీపీ బట్టే రమణమ్మ, జిల్లా వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు పట్టే సుబ్రమణ్యం, సర్పంచ్ శిరీష, టిడిపి సీనియర్ నియోజకవర్గ నాయకులు చాణిక్య ప్రతాప్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పురుషోత్తం, కార్యదర్శి బాలసుబ్ర మణ్యం, సచివాలయ సిబ్బంది గతంలో పనిచేసిన వాలంటీర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్కిట్ కళాశాల పున ప్రారంభం

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 29:**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజ నీరింగ్ కళాశాల పున ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిడిపి సీనియర్ నేత జయచంద్ర నాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు. శ్రీకాళ హస్తిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పున ప్రారంభోత్సవం మంగళవారం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తో పాటు, టిడిపి సీనియర్ నేత తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయచంద్ర నాయుడు ఇతర నేతలు పాల్గొన్నారు. 1997లో బొజ్జల గోపాల కృష్ణారెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న సమయంలో శ్రీకాళహస్తి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటయింది. అప్పటినుంచి రాష్ట్రంలోనే అత్యుత్తమ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. 2020లో వైసిపి హయాంలో నిర్వహణ లోపంతో అడ్మిషన్లు లేక మూతపడింది. మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడటం మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పట్టుబట్టి మరి ఇంజనీరింగ్ కళాశాలను పునరుద్ధరించడం విశేషం. ఈ మేరకు ఈరోజు కిట్ కళాశాల పున ప్రారంభం ఘనంగా జరిగింది. స్కిట్ కళాశాల మళ్ళీ ప్రారంభంకావడం సంతోషంగా ఉందని



జయచంద్రనాయుడు అన్నారు. గత వైసిపి హయాంలో అప్పటి పాలకుల నిర్లక్ష్యంకారణంగా ఎంతో ప్రసిద్ధి చెందిన స్కిట్ కళాశాల మూతపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1997లో శ్రీకాళ హస్తిలో ఏర్పాటైన స్కిట్‌లో రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది విద్యార్థులు చేరేందుకు ఉత్సాహం చూపేవారని గుర్తుచేసుకున్నారు. ఎంతోమంది ఇంజనీరింగ్ నిపుణుల ను అందించిన ఘనత స్కిట్ కళాశాలకు సొంతమని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులతో పాటు,డిప్లమో కోర్సుల లో కూడా ఎక్కువ మంది విద్యార్థులు చేరే వారిని అన్నారు.. మళ్లీ స్కిట్ కళాశా లకు పునర్ వైభవం రావడంలో విశేష కృషి చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుధీర్‌రెడ్డి పట్టుబట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి స్కిట్ కళాశాల సమస్యను తీసుకువెళ్లారని అన్నారు. ఎమ్మెల్యే ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కాలేజీని రీ ఓపెన్ చేయిం చారని తెలిపారు. శ్రీకాళహస్తిలో మళ్లీ స్కిట్ కళాశాల విద్యార్థులకు అందుబాటులోకి రావడంతో స్థానిక యువత దూర ప్రాంతాలకు వెళ్లి సాంకేతిక విద్యను అభ్యసించే ఇబ్బదిలేదని అన్నారు. స్కిట్ కళాశాలతో పాటు కాలేజీ ఆస్తులను పరిరక్షించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరిన్ని ఉన్నత విద్యాసంస్థలు శ్రీకాళహస్తిలో ఏర్పట్టగల ఎమ్మెల్యే చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.

### ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో

## అన్నదాత సుఖీభవ నగదు జమ

### వ్యవసాయశాఖ అధికారి అపోజి వెల్లడి.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 29:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటు వంటి రైతులకు అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకు వారి వారి అకౌంట్లకు బ్యాంకులద్వారా డబ్బులు అందుతుందని, అన్నదాత సుఖీభవ కు సంబంధించి ఇంతకు మునుపే సచివాలయంలోని ఉద్యోగులు రైతులకు ఈ కేవైసీ ఎన్పీసీఐ వంటి కార్యక్రమాలు ఆన్లైన్ ద్వారా నిర్వ హించినారు.ఆ సమయంలో కొంతమంది రైతులు అందుబాటు లేకున్నా లేక ఆధార్ అప్డేట్ లింకు కాకను సుమారు వీ.కోట మండలంలో 131మంది రైతులు ఎన్పీ సీఐ మ్యాపింగ్ పెండింగ్లో ఉన్నందువలన వారి పేర్లను వ్యవసాయ శాఖ కార్యాలయం నందు నోటీసు బోర్డులో ఉంచడమై నది. కావున రైతులు దీనిని గమనించి వెంటనే ఎన్‌పిసిఐ మ్యాపింగ్ చేయించు కోవాలనిమండల వ్యవసాయశాఖ అధికా రి అపోజి తెలియజేసినారు.మీ పాసు బుక్కు ఆధార్ కార్డు తీసుకువెళ్లి మీరు అకౌంట్ ఓపెన్ చేసుకోండి బ్యాంకుల్లో తనిఖీ చేసుకోవాలని మరియు అకౌంట్లో యాక్టివ్‌గా ఉన్నాయా లేదా అని మరొక మాట చెక్ చేసుకోవాలని రైతులకు తెలి యజేసినారు. బ్యాంకుల్లో అకౌంట్లో పని చేయని యెడల పోస్ట్ ఆఫీస్ కార్యాలయ ము నందు మీ పేరు మీదుగా రైతులు అకౌంట్ ఓపెన్ చేసుకొని వాటిని యాక్టివేషన్‌లో ఉంచుకోవాల్సిందిగా తెలియజేసినారు. పై తెలిపిన వన్నీ పగడ్బందీగా ఉన్న ఎడల ఆగస్టు 2వ తేదీ రైతుల అకౌంట్లోకి అన్నదాత సుఖీభవ డబ్బులు వస్తుందని తెలిపారు.

## అమ్మను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 29:**

అన్నమయ్యజిల్లా పీలేరు అమ్మను ప్రేమించే వారు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు తనయ స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీప వెంకట్ తెలిపారు. మంగళవారం విఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అమ్మ పేరిట మొక్క కార్యక్రమంలో అతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో పరిమితులు షరతులు లేకుండా అమ్మ ప్రేమ మాత్రమే ఉందన్నారు. స్వర్ణ భారత ట్రస్టులు ఘంటాల క్రితం స్థాపించామని విద్య వైద్యం ఉపాధి రంగాలలో లక్షల మందికి ఉచిత సేవలందించామన్నారు. అక్షర విద్యాలయం ద్వారా గ్రామీణ ప్రాంతంలో ని పిల్లలకు ఇంగ్లీష్ మీడియంద్వారా సిబి ఎస్సి సిలబస్ విద్యను అందించామని తరువాత పూల మానేసిన పిల్లల కోసం స్టేట్‌బోర్డ్ సిలబస్తో స్వర్ణభారత్ విద్యామందిర్‌ను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంద్వారా మన మాతృభూమికి సేవ చేయడమే కాకుండా ప్రకృతి మనం కృతజ్ఞత తెలియజేసినవారు అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో విఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత్రి మాధవి మదన పల్లి డివిజన్ ఉపవిద్యా శాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్ రాష్ట్రకార్యవర్గసభ్యులు రమణ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.యు.పి పాఠశాలలో వాల్ చార్ట్స్ పంపిణీ

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 29:**



శ్రీకాళహస్తి పట్టణంలోని 16వ వార్డులో ఉన్నటువంటి మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాల లో ప్రియాంక గాంధీ సంఘటన్ స్టేట్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా పాఠశాలకు వాల్ చాట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆంధ్ర రాష్ట్రప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తయ్యనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన చేతులు మీదుగా వాల్ చాట్స్ను పాఠశాల సూపర్వైజర్ చంద్రశేఖర్ యాదవ్ కి అందజేశారు . అనంతరం ఆయన పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలందరూ బాగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలలో ముందుండాలని అదేవిధంగా ప్రజాసేవలోను తల్లిదండ్రుల సేవలోను దేశభక్తిలో తాము ముందుండాలని ముఖ్యముగా ఉపాధ్యాయులను గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్. కరీముల్లా, సయ్యద్ జిలాని భాష,నాగురయ్య, శివయ్య, షేక్. నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు వలయంలో

## పలమనేరు మున్సిపాలిటీ షికారి కాలనీ

### వాగ్దానాలకు పరిమితమైన నాయకత్వం

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:**



77 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఇంకా కనీస సౌకర్యాలకు నోచుకోని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ఇది అందరికీ తెలిసిన విషయమే మరి వైపల్యం ఎక్కడ జరుగుతుంది. వారిపట్ల నిర్లక్ష్యం ఎందుకు? ఇలాంటి కాలనీ పలమనేరు మున్సిపాలిటీలో ఒకటి ఉందని అధికారులు నాయకులు ఎప్పుడు గుర్తిస్తారు? వివరాల్లోకెళ్తే కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ,అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ స్పోకెన్ పర్సన్, పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బివిఎం శివశంకర్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్ర మంలో భాగంగా పలమనేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రహీంఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముబారక్, ఎస్సీసెల్ అధ్యక్షులు పలని ఆధ్వర్యంలో పలమనేరు మున్సిపా లిటీ పరిధిలో ఉన్న షికారి కాలనీలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షికారి కాలనీవాసులు తమబాధలను వెలబుచ్చు కున్నారు.ఇన్ని సంవత్సరాలు అవుతున్న తమకు నాణ్యతమైన ఇల్లు లేవని అదే విధంగా డ్రైనేజీ సరిగాలేదని విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నిటికంటే ముఖ్యంగా తమ పిల్లలకు చదువు చెప్పడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తమ గ్రామంలో కనీసం అంగన్వాడి సెంటర్ అదే విధంగా స్కూల్ ఏర్పాటు చేయడంలో అటు నాయకులు ఇటు అధికారులు విఫలమయ్యారని తమ బాధను వ్యక్తపరిచారు. రోజు తమ పిల్లలనుస్కూల్‌కి తీసుకో వడానికి చాలా అసౌకర్యంగా ఉందని రోజు వారీగా తమ సంపాదిస్తున్న 200 రూపా యలు పిల్లల ఆటోలకి సరిపోతుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు అధికారులు నాయకులు సహకరించి తమ కాలనీని అభివృద్ధి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:**

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు. మంగళ వారం చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో బోయకొండ ఆర్చి వద్ద వాహనాలు తనీకి నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలి అన్నారు. ఆటోలలో ఓవర్ లోడ్ వేయరాదన్నారు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఎవరైనా అధిక్రమిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి క్షేమం కోరుతూ

## వైకాపా ఆధ్వర్యంలో విశేష పూజలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:**

లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆయన క్షేమంకోరుతూ వైకాపా ఆధ్వర్యంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం నందు విశేష పూజలు నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వాటిని ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే వైకాపా నేతలను అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెడుతున్నారని విమర్శించారు. మిథున్ రెడ్డి వెంటనే విడుదల కావాలని పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి జిల్లా నాయకుడు హరీష్ రాయల్ సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ జిల్లా గ్రీవెన్స్ కార్యనిర్వహణ కార్యదర్శి పవన్ రాయల్ మండల కార్యదర్శి టి నాగరాజా బోయ కొండ మాజీ చైర్మన్ మిదింటి శంకర్ నారా యణ జంగాలపల్లి రమణ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి సర్పంచ్ మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ అమర్నాథ్ విజయ్ కుమార్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

-మొదటిపేజీ తరువాయి

వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి ట్వీట్ లో పేర్కొన్నారు.

**ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి,



ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైనదని సీఎం తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం అన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన ట్వీట్ లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం పేర్కొన్నారు.

# 21 మందికి స్ట్రైయిట్ వార్నింగ్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేల అనుకూలతలు, ప్రతికూలతలను బేరీజు వేస్తూ..పనితీరులో ఎలాంటి మార్పులు చేసుకోవాలో సలహాలు, సూచనలు ఇస్తున్నారట.నియోజకవర్గాల వారీగా ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలపై సర్వే రిపోర్ట్ తెప్పించుకున్నారట. ఇప్పటివరకు 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశాలు పూర్తయ్యాయి. రోజుకు ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారు. ఒక్కో ఎమ్మెల్యేలతో దాదాపు 45 నిమిషాల పాటు సమావేశమవుతు న్నారు. ఎమ్మెల్యేలు పనితీరు ఇంకా మెరుగుపరచుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా కాస్త వెనుకబడ్డారనుకున్న ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడుతున్నారని అంటున్నారు.బాగా పని చేస్తున్న వారిని అభినందిస్తుండటంతో పాటు..లోపాలున్న చోట మొహమాటం లేకుండా సరిదిద్దుకోవాలని చెబుతున్నారు చంద్రబాబు. కొన్ని నియోజక వర్గాల్లో అవినీతి ఆరోపణలు, పార్టీ కార్యకర్తలతో సఖ్యత లేని చోట అంతా సరి చేసుకోవాలని సూచిస్తున్నారు. కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న కొందరు ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తేల్చి చెబుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను మీడియాకు కూడా వివరిస్తున్నారు.పలువురు ఎమ్మెల్యేలకు 60 నుంచి 65 శాతం మేరకే ప్రజా సంతృప్తి ఉన్నట్లుగా రిపోర్ట్ అందడంతో వారికి స్పెషల్‌గా క్లాస్ తీసుకుంటున్నారట. ముఖ్యంగా కొత్త ఎమ్మెల్యేలకు, ఫస్ట్ టైమ్ గెలిచిన వారికి పదే పదే హితబోధ చేస్తున్నారు చంద్రబాబు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దని చెబుతూ వస్తున్నారు. ప్రజలు, కార్యకర్తలతో మమేకం కావాలని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఇప్పుడు మరోసారి క్లాస్ తీసుకుంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. పనితీరులో మార్పు రావాలని, లేకపోతే అవసరమైన మార్పులు, చేర్పులు తప్పవని సీరియస్ వార్నింగ్స్ ఇస్తున్నారట.ఇదే సమయంలో శాసనసభ్యులపై వస్తున్న ఆరోపణలకు సంబంధించిన వివరాలను కూడా వారి ముందు పెట్టి వివరణ తీసుకుంటున్నారట. అనవసర విషయాల జోలికి వెళ్లొద్దని, అడ్డగోలుగా బిహేవ్ చేస్తే ఎవరి విషయంలోనైనా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. గాడి తప్పినా..పార్టీ లైను క్రాస్ చేసినా యాక్షన్ తప్పదని ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది.త్వరలో మరికొందరి ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీ కానున్నారు. సింగపూర్ పర్యటన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నా రు. అయితే ప్రభుత్వం ఎన్ని పథకాలు ఇస్తున్నా..సర్కార్ నడుపుతున్న పెద్దలుగా ఎంత బాగా పనిచేస్తున్నా..ఎమ్మెల్యేల పనితీరు చాలా కీలకమని భావిస్తున్నారట చంద్రబాబు. లోకల్‌గా ఎమ్మెల్యేకు మంచి పేరు లేకపోయినా..ఆయన పబ్లిక్‌లో ఉండకపోయినా..క్యాడర్ సమస్యలు పరిష్కరించక పోయినా.. తేడా కొట్టొచ్చని అంచనా వేస్తున్నారట. అందుకే ముందుగానే అలర్ట్ అయి ఎమ్మెల్యేలను సెట్‌రైట్ చేసే పనిలో పడ్డారట చంద్రబాబుఇప్పుడు కూడా ఎంత అలర్ట్ చేయాలో అంత అలర్ట్ చేస్తున్నామ్. ఏం సహకారం కావాలో చెప్పండి చేస్తామంటున్నామ్. అయినా కూడా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా తిరుగుతామంటే ఇక మీ ఇష్టం. మంచి మార్కులు రాకపోతే టికెట్ కట్ చేయడానికి కూడా వెనకాడబోనని..ఇదే ఫైనల్ వార్నింగ్ చెప్తున్నారట. ఇప్పటికీ మించిపోయిందేమి లేదంటున్న బాబు..పద్దతి మార్చుకుని బాగా పనిచేయండి..మంచి ఫ్యూచర్ ఉంటదని భరోసా ఇస్తున్నారట. బాబు హితబోధతో అయినా ఎమ్మెల్యేల తీరులో మార్పు వస్తుందా లేదా అనేది చూడాలి.

# ఆదాయం తగ్గిందా.. లెక్కలు ఏం చెబుతున్నాయ్

**విజయవాడ :** పాలనలో ఒక్కొక్కరిది ఒక్కో విధానం. కొందరు అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడం ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలని చూస్తారు. మరికొందరు నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నగదును అందించి.. వారిలో ఆర్థిక అభివృద్ధి పెంచాలని చూస్తారు. తద్వారా వారికి కొనుగోలు శక్తి పెరిగి పనుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని భావిస్తారు. అయితే ఇందులో మొదటి అంశాన్ని ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎంచుకున్నారు. రెండో మార్గాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. అయితే చంద్రబాబు ఆలోచనలు దూర దృష్టితో ఉంటాయి. భవిష్యత్తు తరాల ప్రయోజనాలు, వారికి ఉత్తమ ఉపాధితో పాటు ఉద్యోగాలు అందించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. అందులో భాగమే ఐటీ రంగం. అయితే ఇక జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను విపరీతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో డబ్బు చలామని పెంచారు. తద్వారా ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచారు. అయితే ఇంత చేసిన ఏపీలో ఆర్థికాభివృద్ధి పెరగకపోవడం, ప్రభుత్వ ఆదాయం జరగకపోవడం ఆందోళన కలిగించే విషయం ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి కూడా ఏడాది అవుతోంది. అయితే 2025 ? 26 ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంలో ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని జగన్ ఆరోపించారు. గణాంకాలతో సహా పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని జగన్ అభిప్రాయపడ్డారు. అయితే జగన్ కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ నివేదికలతో సహా వెల్లడించడం విశేషం. ఇదేనా సంపద పెంచడం అంటూ జగన్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దీంతో ఇది వైరల్ అంశంగా మారింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం లో.. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 3.47% మాత్రమే. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అన్నీ కలిపి చూస్తే ప్రభుత్వ ఆదాయంలో మొత్తం 6.14% వృద్ధి మాత్రమే ఉంది. అదే సమయంలో రాష్ట్ర హక్కులు ఏకంగా 15.61 శాతం పెరగడం దారుణం. దీనిని



ఉదహరిస్తూ చెప్పారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో సంపద సృష్టి, ఆదాయం పెంపొందించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.అయితే కూటమి పెద్దలు బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చేలా ఉన్నాయి. మరోవైపు పింఛన్ల లబ్ధిదారుల కు వెయ్యి రూపాయల పెంచి అందిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం జరుగుతుంది. పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోంది. అయినా సరే ప్రభుత్వానికి నేరుగా ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడం ఏమిటి అనేది చర్చ. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు అప్పుల మీద ఆధారపడడం ఏమిటనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగులుతోంది. ఇంత పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. పెట్టుబడులు వస్తున్నాయి. కానీ పనుల రూపంలో ఆదాయం పెరగడం ఏమిటి అనేది ఒక రకమైన ప్రశ్న.అయితే చంద్రబాబు ఆలోచనలన్నీ భవిష్యత్తు తరాలను ఆలోచించుకొని ఉంటాయి. అయితే ఆ ఆలోచనల ఫలితాలు రావడానికి చాలా సమయం పడుతుంది. 1995లో అధికారం చేపట్టారు చంద్రబాబు. అప్పటినుంచి 2004 వరకు ఐటీ పరిశ్రమలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. రసాయన రంగానికి ప్రోత్సాహం అందించారు. కానీ వాటి ఫలితాలు 2004 తర్వాత వచ్చాయి. అప్పటికే చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. ఆ సమయంలో అనంతపురం జిల్లాకు కియో పరిశ్రమలను తెప్పించారు. కానీ ఆ పరిశ్రమ ఉత్పత్తులను ప్రారంభించింది 2019 తర్వాత. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా అప్పటినుంచి ప్రారంభం అయింది. అంటే ముందు ప్రభుత్వాలు చేసిన ఫలితాలు తర్వాత ప్రభుత్వాలు అనుభవిస్తాయన్నమాట. అయితే ఈ విషయంలో చంద్రబాబు ముందు చూపు.. తరువాత ప్రభుత్వాలకు ఎంతో మేలు చేశాయి.ప్రస్తుతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుండడం వాస్తవం. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం వస్తుండడం నిజం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయడం కూడా అంతే వాస్తవం. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కావడం కూడా నిజం. అయితే ఇవి సన్నాహాల్లో మాత్రమే ఉన్నాయి. ఇంకా పూర్తిస్థాయిలో పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన మరుక్షణం నుంచి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. నిర్మాణ రంగంలో ఉత్పత్తులపై వచ్చే పన్నులు పెరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు సీఎం చంద్రబాబు. అక్కడ స్థిరపడిన చాలామంది ప్రవాస ఆంధ్రులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అయితే అలా ఒప్పుకున్న వెంటనే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. పెట్టుబడులు పెట్టి ఉత్పత్తులు ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. అయితే ఇప్పుడు ఏపీ ఆర్థిక పరిస్థితి మరింతగా ముందుకు కదలక పోవడానికి ఆదాయం సమకూరకపోవడమే కారణం. కానీ జగన్మోహన్ రెడ్డి సైతం అభివృద్ధి పనులు చేపట్టలేదు. పరిశ్రమలను తెప్పించలేదు. కానీ ముందు ప్రభుత్వం చేసిన పనులు ఫలితాలు.. తరువాత ప్రభుత్వంగా జగన్ దక్కించుకున్నారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జగన్ సర్కార్ చర్యలు పుణ్యమా అని ప్రస్తుత ప్రభుత్వానికి ఆదాయం తగ్గినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పార్టీ తరపున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం

**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం వేదికగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. కూటమి ప్రభుత్వ వేధింపుల నమోదు కోసం త్వరలో ఓ అప్లికేషన్(యాప్) తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. సోమవారం వైఎస్సార్‌సీపీ పీఏసీలో ఆయన మాట్లాడుతూ.. "పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చు. ఫలానా వ్యక్తి లేదంటే ఫలానా అధికారి అన్యాయంగా ఇబ్బంది పెడితే ఆ వివరాలు ఎంట్రీ చేయాలి. దానికి తగిన ఆధారాలను కూడా జత చేయొచ్చు(అప్‌లోడ్). అటుపై.. ఆ ఫిర్యాదు ఆటోమేటిక్‌గా వైఎస్సార్‌సీపీ డిజిటల్ సర్వర్లోకి వచ్చేస్తుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన ఉంటుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారాయన. చంద్రబాబు ఏదైతే విత్తారో.. అదే చెట్టవుతుంది. అన్యాయానికి గురైన వారు ఎవరైనా సరే ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

ఎటువైపు వెళ్తున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని దిశానిర్దేశం చేశారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డీఎఫ్ఓ. కార్యాలయాలు, పీసీసీఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## కేబినెట్ షఫ్లింగ్ పై ఆశలు రెడ్డమ్మకు అవకాశం...



**కడప :** కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో..ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తెలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్. మొదటి ప్రయత్నంలోనే గెలిచి ఫైర్ బ్రాండ్ లీడర్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఒకరు అయితే..మరొకరేమో పార్టీకి వీర విధేయుడు పుట్టా సుధాకర్‌యాదవ్.చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప అంటే విడిపోయిన నాలుగు జిల్లాలు ఉమ్మడి రెండు జిల్లాలకు కలిపి కొత్తగా ఎమ్మెల్యే అయిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మొదటి విడతలో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి ఒకరే మంత్రిగా ఉండటాన్ని కొంతమంది పెద్దలు పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లడంతో విస్తరణలో మరొకరికి అవకాశం ఇస్తామన్నారని టాక్. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది.

గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన పుట్టా..మైదుకూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయ్. శ్రీవారి సేవతో పాటు సమాజసేవ చేసి చంద్రబాబుకు నమ్మినబంటుల ఉంటున్నారు. పైగా ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఆర్థికంగా, సామాజికంగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి కావడం పుట్టా సుధాకర్ యాదవ్‌కు కలిసి వచ్చే అంశాలు.ఇక మొదటి ప్రయత్నంలోనే కడప ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి హిస్టరీ క్రియేట్ చేశారు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. మైనార్టీల కంచుకోటైన కడపలో గెలిచి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ పదవిని కూడా దక్కించుకున్నారు. కడప నగరంలో ఓవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో పాటు..ప్రత్యర్థి వైసీపీతో ఢీ అంటే ఢీ అంటుండటం మాధవిరెడ్డికి కలిసొచ్చే అంశాలు. ఆమె ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కావడం..జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, మిగతా నేతల్లో సీనియర్లు ఎక్కువ. ఇది మాధవి రెడ్డికి కాస్త ఇబ్బందిగా మారొచ్చు. అయినా మంత్రి పదవి రేసులో కడప శివంగిగా పిలవబడే మాధవి రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది.మాధవిరెడ్డి భర్త కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికంగా బలవంతుడు కావడంతో పాటు నేరుగా చంద్రబాబు లోకేశ్‌తో టచ్‌లో ఉంటూ పొలిట్ బ్యూరో వ్యవహారాలు చక్కబెడుతుంటారు. మంత్రి పదవి వస్తే జిల్లాపై పట్టు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనతో భార్యకు మంత్రి పదవి తెచ్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. కడప మహానాడు వేదికగా శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగం భార్యకు మంత్రి పదవి కోసమే అంటూ లోకల్ పార్టీలో టాక్.ప్రభుత్వ ఏర్పాటు అప్పుడే మాధవిరెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని అనుకున్నారు. అప్పుడు కుదరలేదు. మహానాడు వేదికగా ఏకంగా సీఎం చంద్రబాబు మాధవిరెడ్డిని పొగడటంతో ఆమెకు బెర్త్ పక్కా అన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే మంత్రిగా అవకాశం ఇవ్వాలనుకుంటే బీసీ కోటా లేకపోతే మహిళా కోటా.. ఇలా చూస్తే వీరిద్దరిలో ఒకరికి అవకాశం తప్పనిసరి. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలో మాధవిరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్‌లలో ఎవరికి అమాత్య యోగం వరించబోతుందో చూడాలి మరి.

## 65 కోట్ల దుర్వినియోగం..

**ఒంగోలు :** ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమంపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ నివేదిక ఆగస్టు మొదటి వారం నాటికి రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లే అవకాశం ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అట్టడుగు స్థాయి క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో అవినీతి, నాణ్యత లేని సరఫరాలు, ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.ఈ కార్యక్రమం డిసెంబర్ 15, 2023, ఫిబ్రవరి 3, 2024 మధ్య నిర్వహించారు. వార్డు నుండి రాష్ట్ర స్థాయి వరకు యువతను క్రీడా పోటీల ద్వారా నిమగ్నం చేయడానికి రూపొందించారు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. ఆటగాళ్ళు, అసోసియేషన్ సభ్యుల నుండి ఫిర్యాదులు వెలువడటం ప్రారంభించడంతో వివాదం మె?దలైంది. నాణ్యత లేని కొనుగోళ్లు, స్పోర్ట్స్ కిట్‌లను సక్రమంగా పంపిణీ చేయకపోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి.ఈ పథకం కింద అందించిన క్రికెట్ బ్యాట్‌లు, షటిల్ రాకెట్లు, బంతులు, టీ షర్టులు చాలా తక్కువ నాణ్యతతో ఉన్నాయని, అవి ఒకే ఒక్క ఆట తర్వాత నిరుపయోగంగా మారాయని పలువురు ఆటగాళ్లు విజిలెన్స్ అధికారులకు చెప్పినట్లు సమాచారం.వైసీపీ పాలనలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని అనేక మంది ఆటగాళ్లు పేర్కొన్నారు.

## ఏ వి ఆర్ స్కూల్లో అభయ భవిత పేరిట అవగాహన కార్యక్రమం

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:**



అన్నమయ్యజిల్లా పీలేరులోని ఏవిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అభయ భవిత పేరిట అవగాహన కార్యక్రమం జరిగింది. ఆడపిల్లల ఆత్మ రక్షణ లైంగిక వేధింపుల నుంచి బయటపడడంపై స్వీయ రక్షణపది సూత్రాలను అభయ ఫౌండేషన్ వివరించింది. బాలచంద్ర స్వామీజీ ఈ సూత్రాల ను పాటించాలని కోరారు, భార్గవి దీని ప్రాముఖ్యతను వివరించారు. హెడ్మాస్టర్ శోభ అభయ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజినెస్

### వైష్ణవిదేవి ఆలయంలో నాగపంచమి పూజలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 29:** స్వయంభు శ్రీ వైష్ణవిదేవి ఆలయం నాగ పంచమి సందర్భంగా వైష్ణవిదేవి అభయాంజ నేయస్వామి నాగభైరవ స్వాములకు ఉదయమే పంచామృత అభిషేకాలు అనంతరం విశేషంగా కుజదోష పరి హారాలు జరిగాయి. ఆలయ అర్చకురాలు శ్రావ ణి అమ్మవారిని రంగురంగు పూలతో అలంకరిం చారు. చౌడేపల్లి పుంగనూరు పలమనేరు చుట్టు పక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసు కున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తు లకు తీర్థప్రసాదాలు అందజేశారు. మంగళ వారం రోజు ఉభయదారులుగా పలమనేరు మండలం ఏడూరు గ్రామానికి చెందిన వెంకట రమణారెడ్డి సుభద్రలు వ్యవహరించారు.

### శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంకి మహా కుంభాభిషేకం నిర్వహించండి స్వామి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 29:** శ్రీకాళహస్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంకి మహా కుంభాభిషేకం నిర్వహించండి స్వామి మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయులింగేశ్వర దివ్య క్షేత్రములో గతంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా ఉన్నప్పుడు భక్త కన్నప్ప కొండపైకి దారిలో కొండపైన వెలిసి ఉండే లక్ష్మీ నరసింహ స్వామి,దుర్గాదేవి,శివ సుబ్రహ్మణ్యం, గణపతి ఆలయానిక బాలాలయము చేసి తిరిగి పునర్నిర్మించి కార్యక్రమాన్ని ఆరోజు సంకల్పించాం. వాటిలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం మాత్రం దాతలు సహ కారంతో నిర్మించడం జరిగింది. అని తెలియజేశారు. అదే విధంగా మూడు దేవాలయాలు కూడా దేవస్థానం నిధుల తో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆలయాలు అన్నికూడా పూర్త అయిపోయి ఇంజనీరింగ్ వర్క్స్ అన్నీ కూడా పూర్తి అయిపోయింది.నెలలు గడుస్తున్నాకూడా ఇప్పటివరకు కూడా పునః ప్రారం భిం కాకుండా మహాకుంభాభిషేకం జరగకుండా ఆలస్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదు దేవస్థానం అధికారులు ఇంజనీర్ శాఖ పూర్తిచేసిన పనులను వాటిని వెంటనే భక్తులకు అందుబాటులో తీసుకురావాలని ఆలోచనలేకుండా ఉన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆల యము మహా అద్భుతమైన ఆలయము శివ సుబ్రహ్మణ్యం అంటే నేను ఇంత వరకు ఎక్కడ కూడా చూడలేదు పాన మట్టంకి పాదాలు ఉంటాయి సుబ్రహ్మణ్య స్వామి నిలువెత్తు విగ్రహానికి పాదాలు ఉంటాయి శివ సుబ్రహ్మణ్యం అంటేనే చాలా పురాతనమైన విగ్రహ ము అని తెలియజేశారు. అదేవిధంగా అక్కడ ఉన్న నందీశ్వరుడు నంది పైన నంది ఉంటుందని తెలిపారు. అటువంటి పురాతనమైన శిల్పులు ఏర్పాటుచేసిన శిలలు బాలాల యము ద్వారా అక్కడ భద్రపరిచి అనితెలియజేశారు. శ్రావణ మాసం ఇంకొక 15 రోజుల్లో ఆడికృత్తిక కూడా రాబోతోంది అంటే మన శ్రీకాళ హస్తీశ్వర స్వామి దేవస్థానం ఆడికృత్తిక ను జరిపేసింది ఉత్సవాలు షణ్ముఖుడు తమిళనాడులో ఆరు క్షేత్రాలలో జరిగేది ఈ నెల16 వ తేదీ అంతలోపులే ఈ ఆలయాలు అన్నిటి కూడా దయచేసి వెంటనే మహా కుంభాభి షేకాన్ని నిర్వహించండి శ్రీకాళహస్తి భక్తులకు అందుబాటులో తేవాలని దేవస్థానం ఈవో మీడియా ద్వారా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులుతో పాటు దేవస్థానం మాజీధర్మకర్తల మండలి సభ్యులు శ్రీవారిసురేష్, ప్రసాద్ ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బంగారం స్వచ్ఛతను ఎలా గుర్తిస్తారు?




ప్రజలు బంగారం కొనుగోలు చేసేటప్పుడు దాని నాణ్యతను గుర్తుంచుకోవాలి. వినియోగదారులు హాల్‌మార్క్ గుర్తును చూసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలి. హాల్‌మార్క్ అనేది బంగారంపై ప్రభుత్వ హామీ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌ని నిర్ణయిస్తుంది. బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ×ూా (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దీనిని స్వచ్ఛమైన బంగారం అని కూడా పిలుస్తారు. 24 క్యారెట్ల కంటే ఎక్కువ బంగారం రూపం లేదని మీరు తెలుసుకోవాలి. భారతదేశంలో బంగారం ధర ప్రతిరోజూ మారుతూ ఉంటుంది. కానీ ఇది బంగారం స్వచ్ఛమైన రూపం కాబట్టి, ఇది సహజంగా 22 క్యారెట్ లేదా 18 క్యారెట్ కంటే ఖరీదైనది. అయితే, ఇది పెట్టుబడి ప్రయోజనాల కోసం సరిపోతుంది. 22 క్యారెట్ బంగారం: ఇందులో రాగి, జింక్ వంటి ఇతర లోహాల 2 భాగాలతో కలిపి 22 భాగాల బంగారం ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయలేము కాబట్టి 22 క్యారెట్ల బంగారం ఆభరణాల తయారీకి అనుకూలంగా ఉంటుంది. ఈ క్యారెట్ బంగారాన్ని '916 బంగారం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇందులో 91.67% స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. 18 క్యారెట్ బంగారం: ఇందులో 18 భాగాల బంగారం, 6 ఇతర లోహాలు ఉంటాయి. 18 క్యారెట్ బంగారం 75% బంగారానికి సమానం, మిగిలిన 25% జింక్, రాగి, నికెల్ మొదలైన ఇతర లోహాలను కలిగి ఉంటుంది. 18 క్యారెట్ల బంగారంలోని అదనపు లోహాలు 24 క్యారెట్, 22 క్యారెట్ల కంటే గట్టివి, మన్నికైనవి. 14 క్యారెట్ బంగారం: ఇది 58.3% బంగారం, 41.7% ఇతర లోహాలతో రూపొందించి ఉంటుంది. 18 క్యారెట్ల బంగారంతో పోలిస్తే 14 క్యారెట్ ఎక్కువ మన్నికైనది, చౌకైనది. 14 క్యారెట్ల బంగారు ఆభరణాలు రోజువారీ వినియోగానికి మంచివి.18, 22 క్యారెట్ల బంగారం కంటే ధరించడానికి మరింత అనుకూలంగా ఉంటాయి. మీరు కొనుగోలు చేసే బంగారు ఆభరణాలలో ఎంత బంగారం ఉందో క్యారెట్ ద్వారా తెలుసుకోవడం చాలా సులభం. ఉదాహరణకు, మీరు 14 క్యారెట్ల బంగారంతో కూడిన ఉంగరాన్ని కొనుగోలు చేసినట్లయితే బంగారం స్వచ్ఛతను 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు కాబట్టి, 14ని 24తో భాగిస్తే మీకు 0.583 వస్తుంది. అంటే మీ 14 క్యారెట్ల బంగారు ఉంగరంలో 58.3% బంగారం ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం, 24 క్యారెట్ల బంగారం మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకునే ముందు, మీరు క్యారెట్ అంటే ఏమిటో తెలుసుకోవాలి. ఇది బంగారం స్వచ్ఛతను కొలవడానికి ఉపయోగించే పదం. క్యారెట్ విలువ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది. ఇది 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 24 క్యారెట్ల బంగారం మీరు కొనుగోలు చేయగల స్వచ్ఛమైన బంగారం. రాగి, నికెల్, వెండి, పల్లాడియం వంటి ఇతర లోహాలు బంగారాన్ని బలోపేతం చేయడానికి మరియు ఆభరణాలను ఉత్పత్తి చేయడానికి జోడిస్తారు. అందువలన, క్యారెట్ అనేది ఇతర లోహాలు లేదా మిశ్రమాలకు బంగారం నిష్పత్తిని కూడా కొలమానం అని చెప్పవచ్చు.

# ఆర్బీఐకి తలనొప్పిగా మారిన ఈ భారీ డిపాజిట్లు!

మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెలుబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు భారత రిజర్వ్ బ్యాంక్ నియంత్ర ణలో ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు దేశంలోని రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం పనిచేస్తాయి. ఇటీవల సోమవారం పార్లమెంటుకు బ్యాంకులలో (ప్రైవేట్ బ్యాంకులతో సహా) ఉన్న మొత్తం అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు జూన్ 30, 2025 నాటికి రూ. 67,003 కోట్లకు చేరుకున్నాయని ఆర్బీఐ డేటా చెబుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం, ఇందులో రూ.58,330.26 కోట్లు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉండగా, రూ.8,673.72 కోట్లు ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్ అయ్యాయి. దీనిని వీటిని ఎవరూ క్లెయిమ్ చేయలేదు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రస్థానంలో ఉంది. రూ.19,329.92 కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయి. దీని తరువాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.6,910.67 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.6,278.14 కోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు. ప్రైవేట్ బ్యాంకుల్లో, ఐసిఐసిఐ బ్యాంక్ అత్యధికంగా రూ.2,063.45 కోట్ల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌లను కలిగి ఉంది. దీని తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రూ.1,609.56 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు. అలాగే యాక్సిస్ బ్యాంక్ రూ.1,360.16 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు. మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు




మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెల్లుబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. కొన్ని పత్రాలను పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ క్లెయిమ్ చేయని మొత్తాన్ని మీ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ, ప్రస్తుతానికి ప్రభుత్వం ఏ వర్చువల్ డిజిటల్ ఆస్తిను సాధారణ ఆర్థిక మార్కెట్లో చేర్చడానికి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌ను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవని అన్నారు. వినియోగదారులు, హోల్డర్లు, వ్యాపారులను రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక, ఆర్థిక, కార్యాచరణ, చట్టపరమైన, భద్రతా ప్రమాదాల వంటి నష్టాల గురించి హెచ్చరించిందని ఆయన అన్నారు.

## స్పోర్ట్స్

# బెంగళూరులో దులీప్ ట్రోఫీ..
# నాగ్‌పూర్‌లో ఇరానీ కప్!



దేశవాళీ క్రికెట్ పండుగకు మరో ఇరవై రోజుల్లో తెరలేవనుంది. ఆగస్టు చివరి వారంలో బెంగళూరు వేదికగా దులీప్ ట్రోఫీతో డొమెస్టిక్ సీజన్ 2025-26 ప్రారంభం కానుంది. ఆ వెంటనే టీ20 ఫార్మాట్లో జరుగబోయే ఇరానీ కప్ మ్యాచ్‌లకు నాగ్‌పూర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి టీమిండియా స్టార్ తిలక్ వర్మ సారథిగా తన తడాఖా చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీలో తిలక్ సౌత్ జోన్ జట్టును నడిపించనున్నాడు. దులీప్ ట్రోఫీ ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీఆగస్టు 18న మొదలై సెప్టెంబర్ 15న ముగుస్తుంది. బీసీసీఐ కొత్తగా నిర్మించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. టైటిల్ కోసం ఆరుజట్లు కాచుకొని ఉన్నాయి. సౌత్ జోన్, సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఉత్తర జోన్, తూర్పు జోన్, ఈశాన్య జోన్ టీమ్స్ తలపడనున్నాయి. వీటిలో సౌత్, వెస్ట్ జోన్ జట్లు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. ఆగస్ట్ 28నార్త్, ఈస్ట్ మధ్య ఆగస్టు 31న సెంట్రల్, ఈశాన్య జోన్ల మధ్య క్వార్టర్ ఫైనల్ ఫైట్ జరుగనుంది. సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకూ సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 11న జరిగే ఫైనల్‌తో టైటిల్ విజేత ఎవరో తేలిపోనుంది.

**కరుణ్ ఏ జట్టుకు**

దులీప్ ట్రోఫీ తర్వాత నాగ్‌పూర్ వేదికగా ఇరానీకప్ జరుగనుంది. గత సీజన్ రంజీ విజేత విదర్భ, రెస్ట్ ఆఫ్ ఇండియాను ఢీకొననుంది. అయితే.. నిరుడు విదర్భ తరఫున పరుగుల వరద పారించిన కరుణ్ నాయర్ ఈసారి ఆడతాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ఈమధ్యే అతడు సొంత జట్టు కర్నాటకకు మారాడు. కానీ, సౌత్ జోన్ సెలెక్టర్లు మాత్రం కరుణ్‌ను దులీప్ ట్రోఫీ స్క్వాడ్‌లోకి తీసుకోలేదు. దాంతో, ఈ స్టార్ ప్లేయర్ ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో ఆడడంపై అనిశ్చితి నెలకొంది. మరో విషయం.. యువ పేసర్ రసిక్ దార్ సలాం జమ్ముకశ్మీర్ జట్టును వీడాడు. బోర్డు నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రావడంతో ఈ స్పీడ్‌స్టర్ బరోడాకు మారాడు. ఇప్పటికే ఐపీఎల్ స్టార్ జితేశ్ శర్మ సైతం బరోడాకు ఆడేందుకు సిద్ధమయ్యాడు.

### ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో.. ఓవల్ పిచ్ క్యూరేటర్‌పై ఫైరైన గంభీర్



భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్‌కు వేదికైన కెన్నింగ్టన్ ఓవల్ మైదానంలో ఇవాళ (జులై 29) ఘర్షణాత్మక వాతావరణం? చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్‌పై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తినట్లు సమాచారం. ఫోర్టిస్‌పై గంభీర్ ఫైరవడానికి గల అసలు కారణాలు తెలియనప్పటికీ.. పిచ్ ప్రిపరేషన్ విషయంలో వాగ్వాదం తలెత్తినట్లు సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతున్న వీడియోల ద్వారా తెలుస్తుంది. పిచ్‌పై అతిగా పచ్చిక అమర్చడాన్ని గంభీర్ వ్యతిరేకించినట్లు సమాచారం. ఈ విషయమై గంభీర్ ఫోర్టిస్‌ను సంప్రదించగా తలబిరుసుగా సమాధానం చెప్పాడట. దీంతో చిర్రెత్తిపోయిన గంభీర్ ఫోర్టిస్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడని సమాచారం. ఓ దశలో ఫోర్టిస్ గంభీర్‌పై ఫిర్యాదుకు ధమ్కీ ఇచ్చాడని.. ఇందుకు ప్రతిగా గంభీర్ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని అన్నాడని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతుంది. గంభీర్ ఫోర్టిస్‌పై ఫైరవుతున్న వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతుంది. వీడెవడో పోయి పోయి గంభీర్‌తో పెట్టుకున్నాడంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. గంభీర్ ముక్కోపి అన్న విషయం తెలిసిందే. అతనికి కోపం వస్తే తనా మనా అని చూడడు. ఇది గతంలో చాలా సందర్భాల్లో చూశాం. 2024 ఐపీఎల్ సందర్భంగా గంభీర్ విరాట్ కోహ్లి లాంటి దిగ్గజ ఆటగాడిని కూడా వదిలిపెట్టలేదు. కాగా, భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ కోసం ఓవల్ మైదానంలో దట్టమైన పచ్చికతో పిచ్‌ను తయారు చేసినట్లు తెలుస్తుంది. దీని వల్ల ఇంగ్లండ్ పేసర్లకు అదనపు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. ఇందుకే గంభీర్ క్యూరేటర్‌తో గొడవ పడి ఉండవచ్చు. ఇదిలా ఉంటే, ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకపడి ఉన్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో మొదటి, మూడు టెస్ట్‌లు ఇంగ్లండ్ గెలువగా.. భారత్ రెండో టెస్ట్‌లో విజయం సాధించింది. తాజాగా జరిగిన నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఆ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు వీరోచితంగా పోరాడి ఇంగ్లండ్ గెలుపును అడ్డుకున్నారు. జులై 31 నుంచి ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ సమం అవుతుంది. ఇంగ్లండ్ గెలిచినా లేదా డ్రా అయినా సిరీస్ వారి వశమే అవుతుంది.

### న్యూజిలాండ్ జట్టుకు కొత్త కెప్టెన్



రేపటి నుంచి (జులై 30) జింబాబ్వేతో ప్రారంభం కాబోయే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు న్యూజిలాండ్ జట్టుకు భారీ షాక్ తగిలింది. భుజం గాయం కారణంగా ఆ జట్టు కెప్టెన్ టామ్ లాథమ్ తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. లాథమ్ గైర్హాజరీలో మిచెల్ సాంట్నర్ న్యూజిలాండ్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. సాంట్నర్ న్యూజిలాండ్ టెస్ట్ జట్టుకు 32వ కెప్టెన్ అవుతాడు. లాథమ్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఓ టీ20 మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. జింబాబ్వేతో తొలి టెస్ట్ సమయానికి లాథమ్ పూర్తిగా కోలుకోకపోవడంతో అతనికి ప్రత్యామ్నాయంగా సాంట్నర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సాంట్నర్ ఇటీవల జింబాబ్వేలోనే జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్‌ను విజేతగా నిలిపాడు. ఈ టోర్నీ మొత్తంలో అజేయ జట్టుగా నిలిచిన న్యూజిలాండ్.. ఫైనల్లో సౌతాఫ్రికాతో జరిగిన క్లోజ్ ఫైట్‌లో 3 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నీలో ఫైనల్ సహా అన్ని మ్యాచ్‌ల్లో రాణించిన మ్యాట్ హెన్రీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ అవార్డులు దక్కాయి.

జింబాబ్వే వర్సెస్ న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ షెడ్యూల్..

జులై 30 నుంచి ఆగస్ట్ 3- తొలి టెస్ట్ (బులవాయో)

ఆగస్ట్ 7 నుంచి 11- రెండో టెస్ట్ (బులవాయో)

**జింబాబ్వేతో టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు..**

హెన్రీ నికోల్స్, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, మైఖేల్ బ్రేస్‌వెల్, నాథన్ స్మిత్, మిచెల్ సాంట్నర్, డారిల్ మిచెల్, డెవాన్ కాన్వే, టామ్ బ్లండెల్, విలియమ్ ఓరూర్కీ, అజాజ్ పటేల్, జేకబ్ డఫీ, మాథ్యూ ఫిషర్, మ్యాచ్ హెన్రీ

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143